x

# ఆకుపచ్చరంగు

సాయంకాల విహారాలందు స్నేహితుడూ నేనూ వివిధాంశాలమీద వ్యాఖ్యానాలు చేసుకొంటూ పోతూంటాం. అలాటి ఓసందర్భంలో కొన్నాళ్ళ నే నన్నాదేమీలేదు "ఇప్పుడాడవాళ్ళక్కట్టే చీరలరంగూ రైకలరంగూ చూచేరా? అంతా ఆకుపచ్చ మయంగావుంది. కొన్నాళ్ళక్రింద ఎక్కడచూచినా నారపట్టుసిగనిగ. అదిపోయి యిప్పొచ్చింది" అన్నాను. నేనన్నది నేనప్పుడే మఱచిపోయినాను. మళ్ళా రోజూ ఆడవాళ్ళలాంటి రంగుచెంగులూచుకొంటూనే పోతున్నారు రాజమార్గాన్నే. కాని నాకాయూసే లేదు. నామిత్రునకది మనస్థగితమై పోయింది కామోసు. మఱి పదేనురోజుల కడిగేడు "ఏమోయి నీవన్న మాట నిజమే. ఈ పదిహేను రోజుల్నుంచీ చూస్తున్నాను. ఎక్కడచూచినా బీదవాళ్ళనుండి భాగ్యవంతులుదాకా ఆకుపచ్చచీరలూ ఆకుపచ్చ రైకలేనోయి!" అన్నాడు. "అందుకే అన్నాను" అని పరధ్యానంగా నడుస్తున్నా. స్నేహితుడు "ఏమోయి, నేడు నీకు కనువిందవడంలే ఆ అద్దకం?" అన్నాడు. నేనన్నాను "కాదు. నాదృష్టిప్పుడు—చెట్లమధ్యఫాల్గుణ మాసాంతానికి చిగురుస్తూ పసర్రంగుతో కాపిస్తున్నాయి —

చూడు. ఆచాయ మీదకు ప్రాకిందోయి" అన్నాను. అంటే స్నేహితుడన్నాడు "చిత్రరంగూ చీరరంగూ ఒక్కటనా?" అన్నాడు. నేనన్నాను "అంతేకాదు. స్త్రీకీ చెట్టుకీ భేదమేలే" దన్నాను. "ఏం" అన్నాడు. "అన్నీ ప్రమాణపూర్వకంగా ప్రతిపాదించాలి నీకుంటు. ఒక్కటీ స్వయంగా తెలిసికోలేవు" అని ఏమీ అతనికి చెప్పకుండానే నడిచేశాను ఆనాటి నడకంతా.

మరి కొన్నాళ్ళకతను "నాకేమీ నీవు చెప్పకుండానే అవగాహనయిందోయి ఓచోట" అన్నాడు. "ఏమిటేలాగు?" అన్నాను. కాస్సేపు గుసిసేడు. కాస్సేపు నసిగేడు. తుదకిలా అయితేం చెప్పేడే.

అతనేమో కాలువొడ్డే యీతలగట్టు నడుస్తున్నాట్ట—ఓరోజుదయం 9గంటలవేళ ఓ గ్రామంపోతూ. అప్పటికి రెండు రోజుల క్రిందటిమాట. ఆ కాలవేమో పిల్లకాలువట. అటూ ఇటూ గట్టంచుల పచ్చికలు మొలిచి, భూమ్మీద మొలిచినా తమ జీవనాధారం నీళ్ళేనన్నట్లు, కాలవలోకి వాలిపోతున్నాయిట గరికచివళ్ళు. గట్టుమీద యీవల నడదారీ ఆవల నడదారీకూడా సన్నగా తెల్లగా పరిచినట్టుందట. ఈవలగట్టే ఇతడు నడుస్తున్నాట్ట. ఆవలగట్టే ఓయువకుడో రెండుచక్రాల త్రొక్కుడుబండి నడిపించుకుంటూ తన త్రొక్కుడుబండి కావలగా తనతోపాటు తన బండితోపాటు చటచటనడుస్తూ

వున్న ఒక యువతితో కబుర్లు చెబుతూ వున్నాట్ట. వాళ్ళు తన కేసి చూడ్డమే లేదట. చూచినా ఇతనెవరో అని అనుకొనే స్థితిలో తమ కబుర్లూ కథా నడుపుకొనే వారల్లేతోచేరట. ఇతనుమాత్రం వాళ్లను గమనిస్తున్నాట్ట. మాటలస్పష్టంగా వినబడ్డంవల్ల అర్థం గ్రహించలేకపోయినాట్ట గాని నవ్వులు ముమ్మరంగా అన్యోన్యం నవ్వుకుంటూ వున్నప్పుడు మాత్రం "అహో! యువకుడు! యువతి! వారిద్దరిమధ్య తొక్కుడు బండి! విలాసము! నవ్వు! అంతా అర్థమై పోయినట్టే సంతృప్తి చెందినాట్ట. వారింకా గబాగబా నడుస్తున్నారట. తానూ వారితోపాటే నడుస్తూన్నాట్ట.

ఈలా వారూ ఇతగాడూ వెళుతూన్నకొద్దీ ఇతగాడింకా కనిపెట్టిందేమిట్రా!— ఆ యువతి యొక్క ఆకుపచ్చ రైక తొడుక్కుందట, యొక ఆకుపచ్చరంగు చీర కట్టుకొని చీరకచ్చ వెనక్కు విరిచికొందట. ఈ చేతా ఆ చేతా బిళారీగాజులు గుత్తంగా ఎక్కించుకొని కొద్దిపాటి సద్దు చేస్తూందట. ముక్కుపుడక ఎండ పడ్డప్పుడల్లా మెరుస్తూందట. మధ్యమధ్యను స్త్రీ తొక్కుడు బండిమీద చెయ్యేస్తూ వుండేదట యువకుడు వద్ద నవ్వేసదట. ఎక్కడా తానా ఏమిటంట్లే యువకుడో తెల్లబోక్కాడు. [illegible] సిగ్గుకేసి, ఓమాటు అక్కడక్కడ కనబడే దిరిసెనచెట్టు పువ్వులకేసి చూస్తూ వుండేవాట్ట.

నా మిత్రుడు "ఏమండోయి యీపాదంతా కథా సందర్భానికి రావేంయి" అన్నాను. అంటే 'కథాసందర్భమే ఇదంతా' అని ముగించేడు. వర్ణన మెల్లగా ముగించేను! 'ఆ సమయాన్నా వరుసంతా నీవుండి చూచేవా' అంటే, 'మేం ముగ్గురం కాలవకొనే గమ్యస్థానంగా పెట్టుకున్నాం గాని ఆపల్లె యీపల్లె ఆకొంప యీకొంప ఆ పొలం యీపొలం మా గమ్యస్థానంగా పెట్టుకొనియున్నాం అని అనుకొని యుండవు సుమా" అన్న వాక్యముతో ముగించేడు. "ఈ వాక్యం మిక్కిలి మధురంగా వుందోయి" అని కొంచ మెచ్చరించాను అసలు ముక్కతేలుస్తాడేమో నని. తేల్చడుగా! కొంటె. అందులోనూ ఆవేళ నేను కారణం చెప్పాను కానని కోపం....

మానవశకలో నేను కొంచం వెనకపడ్డాను. దాంతో అతగాడు పెనక్కి వచ్చి రహస్యంఅన్నట్టు "చూడు" అన్నాడు. నేనుకొంచం దగ్గఱగా జెరిగాను. "ఆ యువకుడా గ్రాంతంలో కరణంగారబ్బాయి. ఆ యువతి ఆ కరణంగారి పొలంలో కూలికి నాలికిపోతూ మఱి నాలుగురాళ్ళు సంపాదించుకొనే కుఱ్ఱదిసుమా!" అన్నాడు. "నీకెలా తెలుసు" అన్నాను. "నా భూములున్నయి వాళ్ళూళ్ళో. ఆ భూములు చూచుకొని నేను బయలుదేఱినాను నాదారినే యీళ్ళకియీవలొడ్డే వాళ్ళిద్దరి కలావాగా వేళగానివేళ పొలంమీదనుంచి వూళ్ళోకి ఆవలొడ్డే వస్తున్నారు" అన్నాడు. "పగలు 9 గంటలప్పుడు అది

గిన సంగతింత రహస్యంగా చెప్పడమెందుకు!" అన్నాను. "అదికాదు ఇతరులెవరైనా వింటే భూములున్నాసుకోడానికి వెళ్ళినవాడి లక్షణ మూ రహస్యాలు కనిపెట్టేం! అని తిడు తారు. నీవొక్కడవు వింటే తగువులేదు" అన్నాడు. "కానీ నీ పాట్లు" అన్నాను.

"వెళ్ళగావెళ్ళగా నాకోవంతెన దొటికింది. ఆ వంతెనదాటి నే నా ఆవలియొడ్డుకు వెళ్ళేను. వాళ్ళూ నేను ఒకళ్లకొకళ్లం తెలియకుండా ఒక మలుపమ్మటే ఊరి మంచినీళ్లచెరువు గట్టెక్కేం. ఆ గట్టుమీా దాయువకుడు ఆ తన రెండుచక్రాల త్రొక్కుడు బండేంచేశాడంటే ఆ పిల్లకు జేరేసి తానేమన్నా పావంచాలంటే మంచినీళ్ళకు దిగాడు.

సరిగ్గా అప్పటికే కాయువకునిభార్య ఆరేవులో మంచనీళ్ళు ముంచుతూ వెనక్కితిరిగి చూచింది. చూచేతలికి ఆ వయసు గాడు తనమగడు. వాని త్రొక్కుడుబండి గట్టుమీాద పరస్త్రీని చేరవాాని యుంచబడింది.

మొగుణ్ణిచూచి పెళ్ళాంఅంది "గట్టుమీాద త్రొక్కుడు బండి గట్టుమీాద రావిచెట్టుకు చేరమోపి మరీ మంచినీళ్ళు తాగటానికి రాకూడదూ, అలా అంటఋూ చూస్తుండగా దాని కివ్వకపోతే" అంది. యువకుడన్నాడు "నేనివ్వలేను. నేను దానికి చేరమాాపి వచ్చేని. అదీ ఓచెట్టేనే! చూడు! ఆ ఆకు

పచ్చగోళ ఆ 'ఆకుపచ్చరేఖా' చిగురేసిన కొమ్మల్లేవుంది" అన్నాడు.

అంతలో ఆ గట్టుమీదపిల్ల ఆ తొక్కుడుబండెక్కి ఆ చెరువుగట్టుచుట్టూ వలయాలు కొడుతూంది. యువకుడు "పడిపోతావు పడిపోతావు. ఆవైపున గండిగండి" అన్నాడు. అంటూండగనే పడింది. దానికాలు విఱిగింది. బండూడిపోయింది. ఎన్ని జరగాలో అన్ని జరిగినయి.

భార్యచూస్తూఅంది. "పడితేం? కాలువిరిగితేం? సుడిగాలికి చెట్టు విరిగిపడిపోదూ? దానికి ఘరనాలేదు. ఇంటికి రాండి." అంటూ తప్పించుకొని వెళ్లిపోయింది. స్త్రీ చెట్టన్న నీమాట ప్రత్యక్ష ప్రమాణంగా ఆవేళ విన్నానోయి" అన్నాడు నామిత్రుడు.

"అప్పుడైన నమ్మావా?" అన్నానేను. "నమ్మకేం చేస్తాను? నిలుచున్నచెట్లల్లా నడుస్తూన్న చెట్టుయింది. నడుస్తూన్న చెట్లల్లా తొక్కుడుబండెక్కే చెట్టుయింది. తొక్కుడు బండెక్కే చెట్లల్లా సుడిగాలికి పడేచెట్టుయింది" అన్నాడు.

| రచన | స్ఫురణ | తొలిప్రకటనము |
|---|---|---|
| 18-8-1931 | నరసాపురము | "వినోదిని" లో |